# గుంటూరు వార్త

## నిఘాతోనే నేరాల నియంత్రణ సాధ్యం

### - జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్

గుంటూరు క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్తః స్టేషన్ పరిధిలో నిత్యం నిఘా ఏర్పాటు చేయడం వల్లనే నేర నియం త్రణ సాధ్యపడుతుందని జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఆయన నగరంలోని అరండల్‌పేట పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. తొలుత ఎస్పీ సిబ్బంది నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అలాగే



కేసుల డైరీ, క్రైమ్ రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన అత్యాచారం, పోక్సో, ఎస్సీ ఎస్టీ తదితర కేసుల్లో విచారణను త్వరగా పూర్తిచేయాలని సీఐ రామానాయక్‌ను ఆదేశించారు. స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన సెక్టార్లకు సంబంధించి ఇన్‌ఛార్జిగా ఉన్న ఎస్సైలు అప్రమత్తంగా ఉండాలన్నారు. స్టేషన్ పరిధిలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, లాడ్జిలు, హోటళ్లు, విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నాయని...ఫలితంగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని సూచించారు. ముఖ్యంగా రౌడీషీటర్ల కదలికలు, వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు. అనంతరం పోలీసుల సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్పీ వెంట వెస్ట్ ఇన్‌ఛార్జి డీఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ నరసింహారావు, సీసీ శ్రీనివాసరావు, ఎస్సైలు ఉన్నారు.

## అయ్యప్ప దీక్ష స్వీకరణ పుణ్యఫలం: ఎమ్మెల్సీ అప్పిరెడ్డి



గుంటూరు క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్తః అయ్యప్ప దీక్ష స్వీకరించడం జన్మజన్మల పుణ్యఫలమని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. గుంటూరు నగర శివారు మిర్చియార్డులోని వరసిద్ది వినాయక దేవస్థానంలో గురువారం అయ్యప్ప మాలధారులకు అన్న ప్రసాద వితరణ మొదలైనది. మొత్తం 45 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమానికి తొలిరోజుఅన్నదాత, ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వాములకు స్వయంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక మాసంలో అయ్యప్ప మాల ధరించడం ఎంతో విశేషమన్నారు. వినాయక ఆలయంలో ప్రతి రోజు అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిడిసిసి బ్యాంకు ఛైర్మన్ లాలుపురం రాము, యార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి, పలువురు మిర్చి వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'పాలఉత్పత్తులపై జిఎస్టీ భారం తగదు'

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : పాలు,పాల ఉత్పత్తులపై ఇటీవల పాలకమండలి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ విధించడం ఎంతమాత్రం సమర్ధనీయంకాదని అవగాహన సభ్యులు పేర్కొన్నారు. దేశంలో 45శాతం మంది పాలు,పాల ఉత్పత్తుల విక్రయాల్లో ఆధారపడి బతుకుతుండగా వీటిపై కొత్తగా 5-12శాతం జిఎస్టీ విధించడం,పాల ఉత్పత్తుల్లో ఉపయోగించే యంత్రాలపై 12నుంచి 18శాతానికి పెంపు పాడిపరిశ్రమ అభివృద్ధికి విఘాతం కలిగించే అంశమని పేర్కొన్నారు. జిఎస్టీ పెంపుతో పాల ఉత్పత్తి రంగంలో కారొ ్పరేట్లకు ఎర్రతివాచీ పరిచినట్లయిందని,స్వదేశీ పాల ఉత ్పత్తులపై అదనపు ఆర్థిక భారం కారణంగా ఆరంగం నష్టపోయేటట్లు చేసినట్లయిందని పేర్కొన్నారు. పాలు,పాల ఉత ్పత్తికి వినియోగించే యంత్రాలపై ప్రవేశపెట్టిన జీఎస్టిని ఉపసంహరించుకోవాలని కోరారు.

## 'గడప గడపకు మన ప్రభుత్వం' ప్రాధాన్యత పనులపై దృష్టిసారించాలి

### వీడియోకాన్ఫరెన్స్ సమీక్షలో సిఎస్ సమీర్ శర్మ ఆదేశాలు

**గుంటూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన ప్రాధాన్యత పనులకు సంబంధించి పరిపాలనా పరమైన మంజూరు ఉత్తర్వులను ఈనెలాఖరులోగా జారీ చేసి పనులు గ్రౌడింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర ఇశ డాక్టర్ సమీర్ శర్మ జిల్లా కలెక్టర్లకు సూచించారు.గురువారం ఉదయం రాష్ట్ర సచివాలయం నుంచి డాక్టర్ సమీర్ శర్మ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా స్పందన పిటిషన్ల పరిష్కారం, విలేజ్ వార్డు సచివాలయాలు, గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నతోడు, గృహనిర్మాణం,, 90 రోజుల్లోపు ఇంటి స్థలాల పంపిణీ కార్యక్రామల పై సమీక్షించారు. సిఎస్ మాట్లాడుతూ, స్పందన పిటిషన్లను నాణ్యతగా పరిష్కరించేలా పిటిషన్ దారునితో ఫొటో తీసి తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉందని అన్నారు. పరిష్కరించిన స ్పందన పిటిషన్లకు సంబంధించి అప్‌లోడ్ చేసిన వివరాలతోపాటు దరఖాస్తుదారునితో పాటు తీసిన ఫొటోలు అప్‌లోడ్ చేయబడ్డాయా లేదా అనే విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారి ఎప్పటికపుడు పరిశీలించాల్సి ఉందని తెలిపారు. క్రిందిస్థాయి అధికారి పిటిషన్ పరిష్కరించి ఫొటోఅప్‌లోడ్ చేయని పక్షంలో సదరు ఉన్నతాధికారి తప్పక ఫొటోను అప్‌లోడ్ చేసేందుకు చర్యలు



తీసుకోవాలన్నారు. ఈ విషయంలో క్రిందిస్థాయి సిబ్బందికి తర్ఫీదు ఇవ్వాలని తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద గుర్తించిన పనులను డిసెంబర్‌లోగా పరిపాలన మంజూరు ఉత్తర్వులు జారీచేసి పనులు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో సూచించిన విధంగా డిసెంబర్ 21 లోగా 5లక్షల గృహాలను పూర్తిస్థాయిలో నిర్మించివాటిని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు.జగనన్న నగర్ కింద టిక్కోడ గృహసముదాయాలకు అన్ని మౌలిక వసతులు కల్పించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు. ఇంటి స్థలాల కోసం పెట్టుకున్న దరఖాస్తుల దారులకు 90 రోజులులోగా ఇంటిస్థలాలు అందించేందుకు సంబంధిత ఆర్డీఒలతోతరచూ సంయుక్త కలెక్టర్ సమీక్షించి స్థలాలు అందించేందుకు చర ్యలుతీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ విసి హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమాఉరి, డిఆర్వో కె.చంద్రశేఖరరావు, స్పెషల్ కలెక్టర్ భాస్కర్‌నాయుడు., జడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, ఎల్‌డిఎం ఈదర రాంబాబు, సిపిఒ శేషశ్రీ, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా అధికారి మోహనరావు, హౌసింగ్ ఇఇ శంకరరావు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'మండల్ ' సిఫార్సులు అమలయ్యేదాకా జాతీయస్థాయిలో ఉద్యమాలు

### --బీసీల కులగణనతోనే బీసీలకు న్యాయం
### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస గౌడ్

గుంటూరు అర్బన్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : బీసీల అభ్యున్నతికి బిపి మండల్ చేసిన సిఫార్సులు అమలయ్యే వరకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో ఉద్యమాలు చేసేందుకు నిర్ణయించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్ పేర్కొన్నారు.గురువారం స్థానిక చుట్టుగుంటలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో సంఘ ఏపి అధ్యక్షుడు కేశన శంకరరావుతో కలసి శ్రీనివాస్ గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర ్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వివిధ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొంటూ వారి సంక్షేమాన్ని విస్మరించాయన్నారు.జనాభాలో 60శాతం పైగా ఉన్న బీసీలు తమకు రాజ్యాంగ పరంగా రిజర్వేషన్ల అమలు కోసం ఏళ్ళ తరబడి ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.జనాభా దామాషా ప్రకారం విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో తమకు రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయకుండా పాలకులు తీరని అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. భారత్ జోడోయాత్ర చేస్తున్న కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్‌గాంధీ బిసి కులగణనపై తన అభిప్రాయం వెల్లడించకుంటే తెలంగాణాలో రాహుల్‌గాంధీ యాత్రను బీసీలంతా మూకుమ్మడిగా అడ్డుకుంటామని హెచ్చరించారు.సంఘ ఏపి అధ్యక్షుడు కేశన శంకరరావు మాట్లాడుతూ జాతీయ బీసీ నేతల వద్ద సాగిలపడుతున్నారని విరుచుకుపడ్డారు.బీసీల సంక్షేమం కోసం చిత్తశుద్దితో పోరాడే బిసి నాయకులు బీసీ సంక్షేమ సంఘంతో కలసి పనిచేస్తున్నారని స్పష్టంచేశారు.బిపి మండల్ సిఫార్సులు అమలుకు రెండోదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టామన్నారు. త్వరలో కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు బస్సు యాత్ర చేపట్టి బీసీల్లో చైతన్యం నింపి ప్రభుత్వాలకు బుద్ది చెప్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్,రాష్ట్ర వరి ్కంగ్ ప్రెసిడెంట్ తన్నీరు ఆంజనేయులు,రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య,పావులూరి హనుమంతరావు,మల్లే ఈశ్వరరావు,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



చేతులెత్తి సంఘీభావం తెలుపుతున్న శ్రీనివాస్ గౌడ్, కేసన శంకరరావు తదితరులు

## భవన నిర్మాణాలను పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

### -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది





**గుంటూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్ర తి ని ధి :** గ్రామాల్లో మంజూ రుచేసిన ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను వేగవంతంచేసి నిర్దేశిత సమయానికి ప్రారంభోత్సవాలకు సిద్ధంచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయం నుంచి ద్వివేది, కమిషనర్ కోన శశిధర్‌తోకలిసి జగన్న స్వచ్ఛ సంకల్పం, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈసందర్భంగా ద్వివేది మాట్లాడుతూ, ప్రాధాన్య భవనాలకు సిమెంట్, ఇసుక సకాలంలో సరఫరా అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, బిల్లులు మంజూరుకు ఆన్‌లైన్‌లో ఎప్పటికపుడు అప్‌లోడ్ చేయించాలన్నారు.నిర్మాణ ఏజన్సీలతోనిరంతరం క్షేత్రస్థాయి అధికారులు పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీనివాసరెడ్డి, డిపిఓ కేశవరెడ్డి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఎస్ఇ బ్రహ్మయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సురేష్, డ్వామా పీడీయుగంధర్ కుమార్ పాల్గొన్నారు.

## ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా స్వరూపరాణి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 27, ప్రభాతవార్త: వర్సిటీలోని ఆర్ట్స్, కామర్స్, లా కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా బుద్దిజం విభాగంకు చెందిన ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి నియమితులయ్యారు. ఈమేరకు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆదేశాలు జారీచేశారు. ఇప్పటి వరకు వైస్-ప్రిన్సిపాల్‌గా ఉన్న స్వరూపరాణిని ప్రిన్సిపాల్‌గా నియమించారు. ప్రిన్సిపాల్‌గా ఉన్న ప్రొఫెసర్ వరప్రసాదమూర్తి రెక్టార్‌గా విధులు నిర్వహిస్తుండటంతో ఆయన స్థానంలో స్వరూపరాణిని నియమించారు. కాగా వైస్-ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎం.రవికిషోర్ (పొలిటికల్ సైన్స్) నియమితులయ్యారు. నవంబరు 1వ తేదీ నుంచి రెండేళ్ళ పాటు వీరు పదవిలో కొనసాగుతారు. ఒకవేళ రెండేళ్ళలోపు ఉద్యోగవిరమణ ఉంటే అప్పటివరకు మాత్రమే విధుల్లో కొనసాగుతారని రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఈనెల 31న 'ఏక్తా రన్' నిర్వహించాలి

### రాష్ట్రయువజన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్ ఆదేశం





**గుంటూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని అక్టోబర్ 31వ తేదీన జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా జిల్లాల్లో క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ఏక్తా రన్ నిర్వహించాలని రాష్ట్రయువజన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్ జిల్లా కలెక్టర్లకు సూచించారు.. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర యువజనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి మోహన్ ఏక్తా రన్ నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, అక్టోబర్ 31న ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్యలో జిల్లాలోని వంద స్కూల్స్ , కాలేజీల్లో ఏక్తా రన్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు.. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ చీఫ్ కోచ్ మహేష్‌బాబు, స్టేఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావుపాల్గొన్నారు.

## మనబడి. నాడు-నేడు రెండో దశ పనులు పూర్తిచేయాలి

### -రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ ఆదేశం



**గుంటూరు, అక్టోబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి:** మనబడి నాడు నేడు రెండో దశలోపాఠశాలల్లో మంజూరు చేసిన అభివృద్ధి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బి.రాజశేఖర్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం విజయవాడ లోని సమగ్ర శిక్ష , ఎస్పీడీ కార్యాలయం నుంచి రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి మనబడి, నాడునేడు రెండోదశ పనులు., ఇతర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు.. పాఠశాలల్లో బడిమానేసిన పిల్లలను గుర్తించి వెంటనే వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.జెవీకే కిట్లకు సంబంధించి విద్యార్థులతోఈకెవైసి పూర్తిచేయించాలన్నారు. విద్యాశాఖకు డిఆర్డీఎ నుంచి వచ్చిన ఎపిఎంలకు శిక్షణ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ క్యాంపుకార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారిణి శైలజ, ఎపిఈడబ్ల్యుఐడిసి ఇఇ శ్రీనివాసరెడ్డి, ఎస్ఎస్ఎ ఎంఐఎస్ కోఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

## యార్డుకు 33వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు,అక్టోబర్ 27,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 33,547 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 33,681 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 9,904 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 26,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.17,000నుంచి 25,500 వరకు, 273 నంబర్ రకం రూ.21,000 నుంచి రూ.26,500 వరకు, 341 నంబర్ రకం రూ.10,500 నుంచి 27,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.15,500 నుంచి 27,500వరకు,తాలురకం రూ.4,000 నుంచి రూ.13,500 వరకు ధరపలికింది.

## ఆకట్టుకున్న భక్త మార్కండేయ హరికథ



గుంటూరు కల్చరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీమదజ్జాడాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ కర్రా సూర్యనారాయణ దాసు,డాక్టర్ ఉపాధ్యాయుల రాజరాజేశ్వరీ ఆధ్వర్యంలో శ్రీ నారాయణ దాస 158వ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం దూళిపాళ్ళ శివరామకృష్ణ భాగవతులు నిర్వహించిన శ్రీ ఆదిభట్ల నారాయణ దాస విరచిత భక్తమార ్కండేయ హరికథ చక్కటి రాగమాలికలతో,చలోక్తులతో సందేశాత్మకంగా సాగింది,వీరికి మృదంగంపై ఎం.నగధరరావు,వయోలిన్‌పై ధూళిపాళ్ళ శ్రీనివాస్ వాయిద్య సహకారాన్ని అందించారు.కళాకారులను సూర్యనారాయణ దాసు దంపతులు సత్కరించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

## మణిపురం బ్రిడ్జి ప్రాంతంలో ఎస్పీ పర్యటన

గుంటూరు క్రైం, అక్టోబరు 27, ప్రభాతవార్తః గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ గురువారం మణిపురం బ్రిడ్జి రైల్వేట్రాక్ ప్రాంతంలో ఆకస్మికంగా పర్యటించారు. చీకటి పడితే ఆ



ప్రాంతంలో ఆకతాయిల బెడద ఎక్కువగా ఉంటుందని ఆయన దృష్టికి వచ్చిన నేపథ్యంలో ఆయన ఈ ప్రాంతంపై దృష్టిసారించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బ్రిడ్జి కింద ప్రదేశంలో సీసీ కెమెరాలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని పాత గుంటూరు సీఐ వాసు, కొత్తపేట సీఐ శ్రీనివాసులురెడ్డినిఆదేశించారు. ఎస్పీ వెంట ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య, ఎస్‌బీ సీఐ నరసింహారావు, ట్రాఫిక్ సీఐ వీరనాయక్ తదితరులు ఉన్నారు.

## 'రూపాయి పతనాన్ని నిరోధించటంలో కేంద్రం విఫలం'

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త : అమెరికా డాలర్‌తో పోలిస్తే మన రూపాయి విలువ ఎనభైమూడు రూపాయలకు చేరి చరిత్రలో ఎన్నడూ లేని స్థాయికి పతనమైన తగు చర్యలు తీసుకోవటంలో కేంద్రం నిమ్మకునీరెత్తినట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అవగాహన సంస్థ సభ్యులు చర్చా కార్యక్రమంలో విమర్శించారు..చర్చలో విద్యావేత్త చంద్రయ్య , విశ్లేషకులు ఎస్.రవిబాబు,వాణిజ్యవేత్త వెంకటరత్నం, సింగరయ్య తదితరులు ప్రసంగించారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO. 07 OF 2022

Between :
M/s. Primus Infotech, Rep. by its proprietor Sri. Mahesh Baheti ...Plaintiff
AND
M/s. SRR Projects Pvt. Ltd., and others ...Defendants

To,
M/s. Telugudesham Party, Rep. by its office in-charge. Office at: Mangalagiri, Amaravathi, A.P.

NOTICE

Please take notice that, my Client/Plaintiff filed the above Suit for Recovery of Money Sum of Rs. 35,20,810/- against above said Defendants and the said matter is posted to 06.12.2022 before the Hon'ble I Addl. Senior Civil Judge, R.R.District, at: L.B.Nagar. If any objections or claims in the above Suit may appear before the above said Hon'ble court and raise their claim in accordance with law.

Failing which the Hon'ble court will decide the above matter in accordance with law. Hence this Notice.

//BY ORDER OF THE COURT//
Sd/- M/s. M.Bheeshma Chary, Advocate
3-2-1/2, 1st Floor, Nimboliadda, Kachiguda, Hyderabad-27.
Off: 66788554, 24740431.

## ప్రభుత్వ సేవలను సకాలంలో ప్రజలకు అందించాలి

**చెరుకుపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్తః** రెవెన్యూ అధికారులు ప్రభుత్వ సేవలను సకాలంలో ప్రజలకు అందించాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆర్‌డిఓ పార్థసారధి అన్నారు. గురువారం తహశీల్ధార్ కార్యాలయాన్ని, స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. ప్రభుత్వం



మాట్లాడుతున్న ఆర్‌డిఓ పార్థసారధి

చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సకాలంలో నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఏఏ పధకాలను అంగన్‌వాడీ కే ంద్రాలద్వారా అందిస్తున్నదీ సంబంధిత కార్యకర్తలు ఎప్పటికప్పుడు గ్రామాలో ్ల తెలియపర్చాలన్నారు. ఎక్కడైనా లోపాలు కనిపిస్తే సహించేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్థార్ ప్రశాంతి, రెవెన్యూ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులను సకాలంలో సక్రమంగా నిర్వహించాలి

**చెరుకుపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్తః** గ్రామసచివాలయాల్లో ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు, సిబ్బంది తమ తమ రికార్డులను సకాలంలో సక్రమంగా నిర్వహించుకోవాలని



రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్థార్ ప్రశాంతి

తహశీల్థార్ ఎ ప్రశాంతి అన్నారు.గురువారం మండలంలోని కావూరు గ్రామ సచివాలయాన్ని ఆమె సందర్శించారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన, అవకతవకలకు పాల్పడినా ఏ మాత్రం ఉపేక్షించేదిలేదని ఆమె సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో విఆర్ఓ రాజశేఖర్, కార్యదర్శి దోగేంద్రకుమార్, సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**రేపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశామని సెబ్ ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం బాటిళ్ళను విక్రయిస్తున్న ఎ నాగేశ్వరరావును అరెస్ట్ చేశామన్నారు.

## 'సచివాలయానికి వచ్చే వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి'

**రేపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** సచివాలయాలకు వచ్చే అర్జీదారులతో సిబ్బంది మర్యాద పూర్వకంగామాట్లాడి వారికి కావలసిన సర్వీస్ చేయాలని తహశీల్థార్ వీరవసంతరావు అన్నారు. గురువారం మండలంలోని రాజుకాల్వ సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ప్రతి సర్వీసులను రికార్డులో నమోదు చేయాలన్నారు.



## 'తెదేపా గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి'

**చెరుకుపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఆళ్ళవారిపాలెం, కనగాల గ్రామాల కార్యకర్తల సమీక్షా సమావేశం గూడవల్లి గ్రామంలో నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరుస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని ఐక్యంగా పోరాడదామని చెప్పారు. కార్యక్రమంలో మండలపార్టీ నాయకులు రాష్ట్ర బిసి సంఘాల ఉపాధ్యక్షుడు దివి రాంబాబు, ఎంఆర్‌కె మూర్తి, పూషడపు కుమారస్వామి, సుబ్బారావు, మాజీ జడ్‌పిటిసి పిట్టు శ్రీనివాసరెడ్డి, ఉప్పాల సాంబశివరావు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి

**రేపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తున్నదని ఎంఇఓ నవీన్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఉపాధ్యాయులు పనిచేయాలని విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంలో బోధించాలని ఆయన సూచించారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలన్నారు.



## ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

**రేపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః**
స్థానిక రామకోటిపేటలోని శ్రీ సాయిబాబా దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆలయ కమిటీ సభ్యులు పిఎన్‌బి శర్మ తెలిపారు. గురువారం దేవాలయం వద్ద ఆయన మాట్లాడుతూ 2004లో సాయిబాబా దేవాలయాన్ని ప్రతిష్టించామన్నారు. ప్రతి గురువారం అన్నసంతర్పణ జరుగుతుందన్నారు. వార్షికోత్సవం సందర్భంగా భోజన సౌకరా ్యలు ఏర్పాటు చేశామన్నారు.

## 'నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలి'

**రేపల్లె, అక్టోబరు 27, ప్రభాతవార్తః** ప్రభుత్వ నిబంధనల ప్రకారం సచివాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని ఎంపిడిఓ మల్లికార్జునరావు అనా ్నరు. గురు వారం మండలంలోని అరవపల్లి, గ్రామ సచివాలయాన్ని ఆయనతనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 27,ప్రభాతవార్త:** నూతనంగా నియమించబడిన ధర్మకర్తల మండలి చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట) అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సూచించారు. మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి(పుట్ట) ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం గురువారం జరిగింది. ఛైర్‌పర్సన్‌గా



నూతన ధర్మకర్తల మండలిచే ప్రమాణపత్రం చదివిస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

వడాలశెట్టి శివనాగేంద్రమ్మ, డైరెక్టర్స్‌గా పాలపర్తి సుబ్బారావు, బెల్లంకొండ సుబ్బమ్మ, మోపిదేవి రమణ, తోట శేషయ్య, వేంపాటి వెంకటనారాయణ, ఎక్స్ అఫిషియో సభ్యులుగా శ్రీనివాసుల పవన్‌కుమార్‌లను దేవాదాయధర్మాదాయశాఖ నియమించింది. వీరితో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాల ఆస్తులను పరిరక్షించడం, దేవాలయానికి వచ్చే భక్తులకు మేలైన వసతులు కల్పించడం వంటివి ధర్మకర్తల మండలి చూసుకోవాలన్నారు. అత్యంత భక్తిప్రత్తులు, మహిమ కలిగిన స్వామివారుగా నాగేంద్రస్వామి ఈ ప్రాంతంలో వెలుగొందుతున్నారన్నారు. దేవాలయ భూములను ఎట్టి పరిస్థితుల్లోను విక్రయించబోమని, అన్యాక్రాంతం చేయబోమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సుప్రీంకోర్టుకు లేఖ ఇవ్వడం కూడా జరిగిందన్నారు. ధర్మకర్తల మండలి దేవాలయాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు, ఆకుల వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు,అంబటి వెంకటేశ్వరరావు, ఇంకా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**కర్లపాలెం,అక్టోబర్27,ప్రభాతవార్త:**బోలిరో ట్రక్కు డ్రైవర్ అతి వేగం కారణంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిదిలోని కర్లపాలెంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది.వివరాల ప్రకారం బాపట్లజిల్లా కర్లపాలెం మండలం అదే గ్రామంలో 216 జాతీయ రహదారి లోని మసీదు సెంటర్ రోడ్డు ప్రమాదంలో పటాన్ అబ్దుల్ రెహమాన్ ఖాన్(48) అనే వ్యక్తి ఆటో డీకొని మృతి చెందారు.కర్లపాలెం మండలంలోని కర్లపాలెంలో మృతుడు రెహమాన్ సా యింత్రం 6 గంటల సమయంలో మృతుడు తన ఎలక్రిక్ మోటారు సైకిల్ యాజలి వైపు వెలుతుండగా బోలిరో ట్రక్కు యాజలివైపునుంచి కర్లపాలెం వైపు వెలుతుందన్నారు. మృతుడు లంక కాలువ కట్ట వద్దకు చేరుకున్నాడు.అ పై బోలెరో డ్రైవర్ అతివేగంతో నిర్లక్ష్యంగా వాహనం నడిపి ఎల్రక్రిక్‌మోటారు సైకిల్‌ను డికోట్ ్టంతో మృతుడు రహమాన్ అక్కడే కుప్పకూలిపోయాడు.,ఖాన్‌ను బాపట్ల ఏరియా అసుపత్రి తరలించగా ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలిస్తుండగా మార్గంలో మృతి చెందాడు.ఈ మేరకు కర్లపాలెం ఎస కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## బర్నబాస్ హత్యకేసులో అసలైన వ్యక్తులను అరెస్టు చేయాలి

### - బర్నబాస్ భార్య అంజి నందిని

**పొన్నూరు, అక్టోబరు 27,ప్రభాతవార్త:** నాభర్త అంజి బర్నబాస్ హత్యకేసులో అసలైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని బర్నబాస్ భార్య అంజి నందిని డిమాండ్ చేసింది. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె గురువారం మాట్లాడింది. నా భర్త అంజి బర్నబాస్ 14సంవత్సరాల నుంచి బియ్యం వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారన్నారు.గత మూడు సంవత్సరాలుగా అదే బియ్యం వ్యాపారంలో కొంత మంది వచ్చి మా వారితో కలిసి వ్యాపారం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా మా వారితో వ్యాపారం చేస్తున్న వ్యక్తులు నన్నపనేని వీరయ్యచౌదరి అలియాస్ పిల్లాచౌదరి, పోకల శ్రీను అలియాస్ తాళ్ళపాలెం శ్రీను, కఠారి వెంకటరమణ, నూర్‌బాషా షేక్ బాజీ, కుర్ర వాసు, నూర్‌బాషా షేక్ గాలీబ్ అనువారు బియ్యం వ్యాపారం చేస్తున్నారు. నా భర్త మిగిలినవారితో పాటు వ్యాపారంలో ఆర్ధికంగా ఎదగడాన్ని ఓర్చులేక, నా భర్తను బియ్యం వ్యాపారం నుండి తప్పుకోవాలని తరచూ బెదిరిస్తున్నారు. ఈ విషయాన్ని నా భర్త నాకు చెప్పేవాడని నందిని విరించింది. ఈ వ్యక్తుల వల్ల నాకు ప్రాణహాని ఉందని చెప్పి భయపడ్డాడని పేర్కొంది. గత 20రోజుల ముందు నన్నపనేని వీరయ్యచౌదరి వెల్లలూరులోని వెంకటరమణ రైస్‌మిల్లులకి ఈ బియ్యం వ్యాపారంలో ఉన్నవారందరినీ పిలిచి, వారితోపాటు నా భర్త బర్నబాస్‌ను కూడా పిలిచారు. బియ్యం వ్యాపారం చేసేవారందరూ వీరయ్యచౌదరికి నెలనెలా కొంత డబ్బు కట్టాలని, దానిలో భాగంగా నా భర్తను కూడా నెలకు రూ.2లక్షలు కట్టాలని డిమాండ్ చేశారు. నా భర్త అంత డబ్బులు నేను కట్టలేనని చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలోనే నాభర్త బర్నబాస్‌ను అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం హత్య చేసినట్లు ఆమె వివరించింది. ఈ నెల 18వ తేదీ రాత్రి 8.20గంటల సమయంలో నా భర్తను కిడ్నాప్ చేసి అతి కిరాతకంగా హత్య చేశారన్నారు. ఈ హత్య కేసులో అసలైన నిందితులు నన్నపనేని వీరయ్యచౌదరి, కఠారి వెంకటరమణలను అరెస్టు చేస్తే నిజానిజాలు బయటకు వస్తాయని అంజి నందిని పేర్కొంది. పోలీసులు ఈ కేసును నిష్పక్షపాతంగా విచారణ చేసి అసలైన నిందితులకు శిక్ష పడే విధంగా చేయాలని చూడాలని డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన అర్జీని అడిషనల్ ఎస్పీ అనీల్‌కుమార్‌కు అందజేసింది. విలేకర్ల సమావేశంలో విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్.జె.విద్యాసాగర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు గోశాల సుధాకర్, ప్రజా సంఘాల నాయకులు కె.చిట్టిబాబు, గురవయ్య, మార్పు దీనరాజ్, న్యాయవాది కె.మాణిక్యరావు, నందిని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మృతుడు బర్నబాస్ భార్య నందిని, ప్రజా సంఘాల నాయకులు

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్టు

**పొన్నూరు, అక్టోబరు 27,ప్రభాతవార్త:**
ఇటీవల పట్టణంలో కిడ్నాప్ ఆపై హత్యకు గురైన బర్నబాస్ కేసులోని నిందితులను అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పీ డి.అనీల్‌కుమార్ చెప్పారు. స్థానిక అర్బన్ స్టేషన్‌లో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. బర్నబాస్ తన ద్విచక్రవానంపై సిద్ధార్ధ నగర్‌లోని తన ఇంటికి వెళ్ళే సమయంలో బర్నబాస్ ద్విచక్రవాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు కారుతో ఢీ కొట్టారు. దీంతో కింద పడిపోయిన బర్నబాస్‌ను వైద్యశాలకు తీసుకెళ్తున ్నట్లుగా అక్కడ ఉన్నవారిని నమ్మించి కారులో ఎక్కించుకొని వెళ్ళి మచిలీపట్నం సమీపంలో హత్యచేసి అక్కడ కాలువలో పడేశారు. బర్నబాస్ ఆచూకి ఎంతకీ తెలియకపోవడంతో బర్నబాస్ భార్య నందిని ఫిర్యాదు చేసింది. దీంతో అర్బన్ సిఐ మాతంగి బాబి సంఘటనా స్థలానికి వెళ్ళి బర్నబాస్ ఆచూకి కోసం చుట్టుప్రక్కల పోలీస్ స్టేషన్‌లో సిబ్బందిని ఎలర్ట్ చేయడం జరిగింది. బర్నబాస్ ఆచూకి తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు జిల్లా



ముద్దాయిల వద్ద నుంచి స్వాధీనం చేసుకొన్న వాహనాలు

ఎస్పీని కలవడం, ఎస్పీ పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టడం జరిగింది. బర్నబాస్ ఆచూకీ కోసం ఆధునిక సాంకేతిక పరిజా ్ఞనాన్ని ఉపయోగించడం, టీములుగా విడిపోయి వెతకడం, తదితర చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ లోగా మచిలీపట్నం పోలీసులు గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు వచ్చిన నేపథ్యంలో అక్కడికి వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించి బర్నబాస్‌దే అని నిర్ధారించుకోవడం జరిగిందన్నారు. బియ్యం వ్యాపారి అయిన గాలిబ్‌ను మొదటిసారిగా పట్టుకొని



బర్నబాస్ హత్యకేసులోని వివరాలను వెల్లడిస్తున్న అడిషనల్ ఎస్పీ అనీల్‌కుమార్ తదితరులు

విచారించగా ఇందులో పురోగతిని సాధించి ఈ కేసులో పది మంది నిందితులతో జాబితాను తయారు చేసి వీరిలో ఎనిమిది మందిని అరెస్టు చేశామన్నారు. కుర్రా శ్రీనివాసరావు, అలియాస్ వాసు(నిడుబ్రోలు), పోకల శ్రీనివాసరావు అలియాస్ తాళ్ళపాలెం శ్రీను(పొన్నూరు), నూర్‌బాషా షేక్ బాజి మస్తాన్ అలియాస్ బాజి(నిడుబ్రోలు), కూచిపూడి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకట్(పెద్దపూడి గ్రామం, మొవ్వ మండలం), కాగిత చక్రధర్ అలియాస్ చక్రి(లంకపల్లి గ్రామం, ఘంటసాల మండలం),బాపట్ల కోటేశ్వరరావు(బాపూజి నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా), నూర్‌బాషా గాలీబ్ అలియాస్ గాలిబ్(నిడుబ్రోలు), యాతాని కిరణ్‌కుమార్(నిడుబ్రోలు),నూర్‌బాషా షేక్ పీర్ అహమ్మద్ అలియాస్ పీర్(నిడుబ్రోలు), కొండా శ్రీనివాసరావు(ఇసుకపల్లి, రేపల్లె మండలం, బాపట్ల జిల్లా) ఉన్నారు. వీరిలో కూచిపూడి వెంకటేశ్వరరావు అలియాస్ వెంకట్, కాగిత చక్రధర్ అలియాస్ చక్రి పరారీలు ఉన్నట్లు చెప్పారు. వీరిని కూడా త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ఈ కేసులో ఇంకెవరైనా ఉన్నట్లయితే వారిని కూడా అదుపులోకి తీసుకొని విచారణ చేసి అసలైన దోషులను శిక్షిస్తామన్నారు. ముద్దాయిల వద్ద నుంచి రూ.4.35లక్షలు నగదు, మారుతీ షిఫ్ట్ డిజైర్ కారు, బ్లాక్ కలర్ యూనికాన్ బైకు, రెడ్ కలర్ హీరో గ్లామర్ బైక్, రెడ్ కలర్ ఫ్యాషన్ ప్రో బైక్, మృతుని ఒక బంగారపు ఉంగరం(బాస్ అని వ్రాసి ఉంది), మృతుని రెండు వెండి ఉంగరాలు స్వాధీనం చేసుకొన్నామన్నారు. ఈ కేసును దర్యాప్తు చేసి, ముద్దాయిలను అదుపులోకి తీసుకోవడంలో తెనాలి డియస్పీ డాక్టర్ కె.స్రవంతిరాయ్, పొన్నూరు పట్టణం, పొన్నూరు రూరల్, తెనాలి సిఐలు మాతంగి బాబి, పి.ప్రభాకరరావు, చంద్రశేఖర్,బి.కోటేశ్వరరావు, వి.భూషణం, ఎస్సైలు షేక్ హసీం, బండ్ల భార్గవ్, సత్యనారాయణ, వి.ప్రసన్నకుమార్, కలగయ్య, రవిప్రకాష్, వెంకటకృష్ణ, ఆర్.రవీంద్రరెడ్డి, వై.శ్రీనివాసరావు కేసుకు సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

## బాలల హక్కులపై అవగాహన సదస్సు

**కొల్లూరు, అక్టోబరు 27, ప్రభాతవార్తః**
విద్యార్థులు హక్కులు,నాయకత్వ లక్షణాలు వారు చేరుకునే గమ్యాలపై జిడిఎస్ఎస్ కో ఆర్డినేటర్ రవీం ద్రబాబు అవగాహన కల్పించారు. గురువారం మండలంలోని పెసర్లంక, దోనేపూడి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతిఇ వరకు చదువుతున్న బాలబాలికలు సభలో సభ్యులుగా ఉండవచ్చన్నారు. బాలల హక్కుల ఉద్దేశ్యం ఏమిటంటే పాఠశాలలో నూరుశాతం నమోదు జరగాలని, నాణ్యత విద్యను బోధించే విధంగా చూడాలని ఆరోగ్యవంతమైన పిల్లలుగా ఎదిగేవిధంగా చూడాలని, బాల్యవివాహాలు జరగకుండా చేయటం, నూరుశాతం బాలకార్మికులు లేకుండా చేయటం ఉద్దేశ్యమన్నారు. పిల్లలపైజరిగే అన్ని రకాల హింసల నుంచి రక్షణ కల్పించాలని ముఖ్యఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెసర్లంక, దోనేపూడి హైస్కూల్ హెచ్ఎంలు ఎస్‌కె బాషా, సిహెచ్ చలం, ఎపిఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ వెంకటరత్నం, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## భోగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

**కొల్లూరు, అక్టోబరు 27, ప్రభాతవార్తః** స్థానిక శ్రీ అనంత భోగేశ్వరస్వామి దేవస్థానంలోకల హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించామని దేవస్థానం ఛైర్మన్ యడ్ల వెంకటేశ్వరరావు(పెదబాబు) తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత ఏడాది 25-09-2021 నుంచి 27-10-2022 రకు హుండీలో ఉన్న నగదు రూ.2,18,797లు అని ఆయన తెలిపారు. హుండీ లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు సవరాల నాంచారయ్య, దాసరి వెంకటప్పయ్య, బగ్గి లక్ష్మీసరస్వతి, కొండబోలు శివకుమారి, మోపిదేవి మణి, సింగంశెట్టి యశోద, అర్చకస్వామి ప్రసాద్ శర్మ, ఈఓ అనుపమ పాల్గొన్నారు. లెక్కింపును కనగాల ఇఒ సాంబశివరావు పర్యవేక్షించారు.

## పనులు వేగవంతం చేయాలి

**తాడేపల్లి, అక్టోబరు 27, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థ పరిధిలోని పెనుమాకలో ముస్లిం స్మశానవాటికి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే ఆర్‌కె(రామకృష్ణారెడ్డి) సూచించారు. గురువారం స్మశానవాటిక పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.30లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు. పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు.

## 'సంక్షేమ హాస్టళ్లను కొనసాగించాలి'

**నిజాంపట్నం, అక్టోబరు 27, ప్రభాతవార్తః**
కోవిడ్ 19 తర్వాత నిజాంపట్నంలోని బిసి బాలికల, బాలుర హాస్టళ్ళను నేటి వరకు తెరవలేదని వాటిని వెంటనే తెరిపించాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎన్ శివశంకర్ కోరారు. గురువారం ఈ విషయమై డిప్యూటీ తహశీల్థార్ ఇక్బాల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర ప్రాంతంలో ఎక్కువ మంది సముద్రంపై ఆధారపడి జీవించే వారని, కొందరు కూలీ పనులు చేసుకుని జీవిస్తుంటారన్నారు. నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్ళను వెంటనే పునః ప్రారంభించాలని ఆయన కోరారు.



## విజ్ఞాన్స్ విద్యార్ధికి పీహెచ్‌డీ

**పొన్నూరు, అక్టోబరు 27,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్సస అండ్ హ్యూమానిటీస్‌లోని కెమిస్ట్రీ విభాగానికి చెందిన గుడిసె వీరబాబు అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం తెలిపింది. కన్‌స్ట్రక్షన్ ఆఫ్ స్పైరోసైక్లోహెక్సేన్స్ కాస్కేడ్ రియాక్షన్స్ యూజింగ్ 1,3-ఇండేన్‌డయోన్, నైట్రోస్టైరిన్ అండ్ ఇట్స్ మోరిటా-బెలిస్-హిల్‌మాన్(ఎంబీహెచ్) అడక్ట్స్ అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపింది. గుడిసె వీరబాబు అనే విద్యార్థికి యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ షేక్ అన్వర్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొంది. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 9 ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన గుడిసె వీరబాబును ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.



గుడిసె వీరబాబు

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే పీఆర్కే



భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల, అక్టోబరు 27 ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రూ. 1.20 కోట్లతో నూతనంగా నిర్మించనున్న 12 అదనపు తరగతి గదుల నిర్మాణానికి గురువారం ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ నాడు-నేడు పథకం కింద కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రతి పేద కుటుంబంలోని విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు ప్రభుత్వం ఎంతగానో ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అమ్మఒడి పథకంతో పేద ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుస్థిరస్థానం సంపాదించారన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలన్నారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించి మన ప్రాంతానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా కమిటి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల ఛైర్మన్ తురకా కిషోర్, రఘురామిరెడ్డి, బూదాల మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు...



విజయపురిసౌత్, అక్టోబరు 27 ప్రభాతవార్త: వైసీపీ సీనియర్ నేత అల్లు వెంకటరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వెంకటరెడ్డి హఠాన్మరణం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీఆర్కే గురువారం విజయపురిసౌత్‌కు చేరుకొని వెంకటరెడ్డి భౌతికకాయం వద్ద నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ గ్రామంలో సమస్యల పరిష్కారానికి వెంకటరెడ్డి ఎంతగానో కృషి చేసేవారన్నారు. ఆయన మరణం తనకు ఎంతగానో బాధ కలిగించిందని ఎమ్మెల్యే పీఆర్కే ఆవేదన చెందారు. అలాగే ప్రముఖులు వెంకటరెడ్డి భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. వీరిలో మాజీ జడ్పీటీసీ శేర్రెడ్డి గోపిరెడ్డి, తంగిరాల రామిరెడ్డి, వీరారెడ్డి, రిటైర్డ్ డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పెరుమాళ్ల చిన వెంకటరామయ్య తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా పంట నమోదు: గురజాల ఆర్డీఓ అద్దెయ్య

కారంపూడి, అక్టోబరు 27 ప్రభాతవార్త:



రైతులు వేసిన పంటను నమోదు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందని గురజాల ఆర్డీవో అద్దెయ్య అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన వీఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కారంపూడి మండలంలో నూరు శృాతం పంట నమోదు కార్యక్రమం పూర్తి చేసినందుకు తహసీల్దార్ శ్రీనివాసరావును అభినందించారు. మండలంలో 24 వేల ఎకరాల భూమిని తనిఖీ చేసి రైతులు ఏయే పంట వేశారో అనే దానిపై వీఆర్వోలు పూర్తిస్థాయి సర్వే నిర్వహించారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇంత వరకు ప్రకటించలేదన్నారు. ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాసరావు, ఆర్ఐ కీర్తి సుధా స్రవంతి, వీఆర్వోలు కృష్ణప్రసాద్, సైదులు, కొండలు, రోహిణి తదితరులు ఉన్నారు.

## 'జగనన్న పాల వెల్లువ' రైతులకు వరం

కారంపూడి, అక్టోబరు 27 ప్రభాతవార్త: జగన్న పల వెల్లువ రైతులకు వరం వంటిదని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని పేటసన్నిగండ్ల, చింతపల్లి, నరమాలపాడు, మిర్యాల, లక్ష్మీపురం, చినకొదమగుండ్ల, పెదకొదమగుండ్ల, చినగార్లపాడు, ఒప్పిచర్ల, వేపకంపల్లి గ్రామాల్లో జగనన్న పాల వెల్లువ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నరమాలపాడు, మిరియాల, చిన కొదమగుండ్ల, చిన గార్లపాడు, పెదకొదమగుండ్ల గ్రామాల్లో 100 లీటర్ల వరకు పాల సేకరణ చేస్తున్నామన్నారు. ప్రతి లీటరుకు రూ. 79 చొప్పున నెలలో 3 సార్లుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత పాడి రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకం ప్రవేశపెట్టిందని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు.



## ప్రతి కుటుంబానికి అండగా ఉంటా..
## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తాం: ఎమ్మెల్యే పీఆర్కే

కారంపూడి, అక్టోబరు 27 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఒప్పిచర్లలోని శ్మశానంపేటలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడు తున్నప్పటికీ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని శ్రమిస్తుందన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు వైఎస్ఆర్ చేయూత, విద్యార్థులకు అమ్మఒడి, అర్హులకు నివేశిత కల్పించిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజలు తమకు సాదరంగా ఆహ్వానిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, కోఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ ఏసోబు, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, యూత్ అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ పంగులూరి చిన వెంకటనరసయ్య, సర్పంచ్ ఇరికిదిండి రమణ, కొండలు, రామిదేని లక్ష్మీ అంజయ్య, కోటా రవికుమార్, నీలంజయ్య, చిరుమామిళ్ల శ్రీకాంత్, ఆదినారాయణ, బుచ్చయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# జిఓ 52ను ప్రభుత్వం తక్షణమే రద్దుచేయాలని వినతి

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:** ప్రభుత్వం విడుదలచేసిన 52 జిఓను తక్షణమే రద్దుచేయాలని, ప్రభుత్వం ఎర్పాటుచేసిన ఏకసభ్యకమిటిని ఉపసంహరించు కోవాలని యస్‌టి సంఘాల నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ వాల్మీకి, బోయలను, ఇతర సామాజిక వర్గాల వారిని ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు 52 జిఓను విడుదల చేయటమే కాకుండారిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఆనంద్ శ్యామ్యూల్‌తో కూడిన ఎకసభ్య కమిటి ఎర్పాటు చేయటం జరిగిందన్నారు. దీనివలన ఎస్‌టి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గిరిఅయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్‌టి ప్రజలు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవ టం చాలా దుర్మార్గమైన చర్య అని వారన్నారు. అభివృద్ధి చెందిన వారిని ఎస్‌టి జాబితాలో కలపటం వలన ఎస్‌టి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి శ్రీనునాయక్, యడ్లపాడు మండల అధ్యక్షులు వి శ్రీనునాయక్, గిరిజన సం ఘాల నాయకులు కె పాండునాయక్, గోపినాయక్, మంత్రునాయక్, డి దేవిడ్, ఉయ్యాల బలరాం, పి పాపారావు, పి శివశ్రీను, నాగేశ్వరరావు నాయక్, బి రవినాయక్, ఆర్ శ్రావణ్‌నాయక్, డి బండారునాయక్‌లు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## జన్మభూమికి రుణపడి ఉంటాం : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల, అక్టోబర్ 27 ప్రభాతవార్త : జన్మభూమికి తాము ఎప్పుడు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా గ్రామస్థులనుద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు పరిష్కారించటంతో పాటు గత మూడేళ్లలో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అందించిన వివిధ సంక్షేమపథకాలను వివరించటం జరిగిందన్నారు. టిడిపి హాయంలో గ్రామం వైపు ఎవ్వరు కనీసంగా చూడటం జరగలేదన్నారు. గ్రామంలో రూ.7కోట్ల నిధులతో సిసి రోడ్లు, కోటి 20లక్షలతో డ్రైయిన్లు కోసం, 65లక్షలతో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, నాడు-నేడు పాఠశాల పనులు, ధాన్యం గోడౌన్, ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్, 8.4ఎకరాల ఇళ్ళ స్థలాలు, డిజిటల్ లైబ్రరీ, వివిధ పనుల కోసం రూ.14కోట్లకు పైగా నిధులు కేటాయింపుజరిగిందన్నారు. ఎంత ఎదిగిన పుట్టిన గడ్డకు రుణపడి ముందుకు వెళ్లటం జరుగుతుందన్నారు. గ్రామంలో ఒవే మాట, బాట అని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



## లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో హైరిస్కు వ్యాధి నుండి తల్లిబిడ్డలకు చికిత్స



నరసరావుపేట, అక్టోబర్ 27 ప్రభాతవార్త : పట్టణంలోని లైఫ్‌లైన్ హాస్పిటల్‌లో హైరిస్కు వ్యాధి నుండి తల్లి,బిడ్డలకు విజయవంతంగా చికిత్స నిర్వహించి, వారిని ప్రాణపాయం నుండి సురిక్షతంగా కాపాడారు. వివరాలను హాస్పిటల్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఛైర్మన్ డాక్టర్ పేరం రాజనందరెడ్డి, డాక్టర్ శ్రావణి, డాక్టర్‌రాజ్యలక్ష్మి వివరాలను తెలిపారు. ఒంగోలు జిల్లాకు చెందిన జ్యోతికి గర్భిణిగా గుర్రపువాతంతో ప్రమాదకర పరిస్థితిలో వైద్యశాలలో చేరారు. వారికి డాక్టర్ రాజ్యాలక్ష్మి, డాక్టర్ శ్రావణిల ఆధ్వర్యంలో సిజేరియన్ చేసారు. తర్వాత తల్లికి ఆయాసం, కళ్ళు మసకబారటం, ఊపిరితిత్తులలో నీరు చేరటం, ప్లేట్‌లెట్స్ పడిపోవటం, కామెర్లు వంటి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ఈ లక్షణాలతో ఉన్నవారు 30శాతం ప్రాణాలు కోల్పవటం జరుగుతుందని డాక్టర్ రాజనందరెడ్డి తెలిపారు. పుట్టిన బిడ్డకు 70శాతం వరకు ప్రాణహాని ఉంది. ఈ సమస్యలకు చికిత్సను డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించి తల్లి, బిడ్డను కాపాడారన్నారు. వైద్యుల సమిష్టి కృషితో జ్యోతి ఆమె బిడ్డను కాపాడాటం జరిగిందని లైఫ్‌లైన్ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ పేరం రాజనందరెడ్డి వివరించారు.

## దిశయాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోవాలి : సిఐ సుభాషిణి



నకరికల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకోవాలని దిశా పోలీస్‌స్టేషన్‌సిఐ సుభాషిణి సూచించారు. గురువారం స్ధానిక అక్స్ ఫర్డ్ విట్ కళాశాలలో దిశా యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ సుభాషిణి మాట్లాడుతూ ఆకతాయిలు నుండి రక్షణ యాప్ కల్పిస్తుందన్నారు. పోలీస్‌స్టేషన్‌కు రాకుండా ఫోన్ ద్వారా సమస్యను తెలిపే అవకాశం ఉంటుందన్నారు. ప్రయాణాలలో ఏ విధంగా ఉండాలి, ఇరుగు పొరుగు వారితో ఎలా ఉండాలో తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సఫ్, ట్విట్టర్ వాటితో జాగ్రత్త వహించాలని పలు సూచనలు సిఐ సుభాషిణి చేసారు. కార్యక్రమంలో ఎస్ఐ రమాదేవి, ప్రిన్సిపా ల్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఐఎం మస్తాన్‌వలికి జనసేన నాయకుల పరామర్శ

నకరికల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలిని జనసేన నియెజకవర్గ ఇన్‌ఛార్జి సయ్యద్ జిలాని గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు గురజాల నియోజకవర్గ జనసేన నాయకులుకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిలాని మాట్లాడుతూ అంగవైకల్యం కలిగి ఉన్న మస్తాన్ ప్రజాసేవలో ముందు ఉంటారని తెలిపారు. ఆయన పై పెట్టిన కేసు అధికారపార్టీ వారు ఉద్దేశ్యపూర్వకంగా పెట్టారని ఆరోపించారు. మస్తాన్ కుటుంబానికి జనసేన పార్ట్ అండగా నిలుస్తుందని సయ్యద్ జిలాని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అధ్రుప్, అంకరావు, ఖాసిం తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గస్థాయి స్కూల్ గేమ్స్

నకరికల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ఈ నెల 28నుండి నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో-అర్డినేటర్ పూజల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. స్ధానిక జిల్లా స్పోర్ట్స్ స్టేడియంలో 17-14 అండర్ బాలబాలికల నియోజకవర్గ స్థాయి సెలక్షన్స్ ఈ సందర్భంగా నిర్వహిస్తామని వారు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్ధాయిలో పాల్గొంటారనిపేర్కొన్నారు. ఆటల పోటీలలో రొంపిచర్ల, నరసరావుపేట మండల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనవచ్చున్నారు.స్ధానిక శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఈవో ఎం వెంకటప్పయ్య తదితరులు ప్రారంభిస్తారని వారు వివరించారు.

## ప్రత్యర్థుల కుట్రలను ముందుగానే గుర్తించాలి : తెదేపా

ఫిరంగిపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రత్యర్థుల కుట్రలను ముందుగానే పసిగట్టాలనిటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్ కృష్ణ అన్నారు. గురువారం స్ధానిక పార్టీ కార్యాలయంలో స్ధానిక నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జిలు ఎన్నికలకు సిద్ధంగా ఉండిపార్టీ శ్రేణులను అందుకు అనుగుణంగా తయారు చేసుకోవాలని సూచించారు. పార్టీ గెలుపులో బూత్ కమిటిఇన్‌ఛార్జిలు ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి గ్రామంలో ఓటరు వివరాలను క్షుణంగా పరిశీలించి తెలుసుకోవాలని కోరారు. బూత్ పరిధిలోని ప్రతి ఓటరునూ కలిసి వారి వివరాలతో తగిన విధంగా సిద్ధంగా కావాలని కోరారు. ప్రభుత్వ వైఖరిని ప్రజలలో ఎండగట్టాలని ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహన్‌కృష్ణ తెలిపారు. నాయకులు గొట్టి జనార్ధన్‌బాబు, వల్లెపు నాగేశ్వరరావు, సుబ్బారావు, మాబు, బాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం

ఫిరంగిపురం, అక్టోబర్ 27 ప్రభాతవార్త : నరసరావుపేట మార్కెట్‌యార్డులో శుక్రవారం ఏపి పిటిడి వైఎస్సార్‌ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు వివిధఅంశాలను చర్చించారు. డిపో సమస్యలపై చర్చించాలని తీర్మానించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దీని కొరకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. డిపో కమిటిలో మార్పులు చేసారు. డిపో ప్రెసిడెంట్‌గా ఈ కృష్ణ, సెక్రటరీగా ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్‌గా కె శ్రీనివాసరావులు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిపో మేనేజర్ అధికారుల పరిచయ కార్యక్రమం నిర్వహణకు తీర్మానించారు. కార్యక్రమంలో నాయకులు మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ స్ట్రోక్ డే 5కె వాక్, రన్ టి షర్ట్స్ విడుదల

నకరికల్లు, అక్టోబర్ 27 ప్రభాతవార్త : వరల్డ్ స్ట్రోక్‌డేను పురస్కరించుకుని ఈ నెల 29న పట్టణంలో నిర్వహించే5కె రన్, వాక్‌లను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ కోరారు. గురువారం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సూరా ప్రదీప్‌రెడ్డి, డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళి పాల్గొన్న కార్యక్రమం లో కలెక్టర్ కార్యక్రమానికి సంబంధించిన టి షర్ట్స్, క్యాప్‌లను అవిష్కరించారు. డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రిజిస్టర్ చేసుకున్న వారిలో లక్కీడ్రాలో నలుగురికి రూ.7000 విలువ చేసేబిఎస్ఏ ఎస్ఎల్ఆర్ సైకిల్‌ను అందించటం జరుగుతుందని తెలిపారు. పక్షవాతం గురించి ప్రజలలో అవగాహన,చైతన్యం కల్పించేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి వై రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొంటారని డాక్టర్ కె శ్రీనివాసరెడ్డి తెలిపారు.



## నవంబర్ నుంచి పట్టణంలో ప్లాస్టిక్ సంచులు, ఫ్లెక్సీలు నిషేధం అమలు



వినుకొండ, అక్టోబర్27, ప్రభాతవార్త: ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణంలో నవంబర్ 1 తేది నుంచి ప్లాస్టిక్, ఫ్లెక్సీలను సింగిల్ యూజ్ కవర్లు, డిస్పోజబుల్ గ్లాసుల వినియోగాన్ని నిషేధిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసులు గురువారం తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యాపారులు, ప్రజలు సహకరించి స్వచ్ఛందంగా ప్లాస్టిక్ వినియోగాన్ని రూపుమాపేందుకు తోడ్పడాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి షకీలా అన్నారు. అందుకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించారు.

## రేమిడిచర్లలో 'గడపగడపకు మన ప్రభుత్వం'



బొల్లాపల్లి, అక్టోబర్27, ప్రభాతవార్త: గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తనకు తెలియజేయాలన్నారు. వైకాపా పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని విశ్వసించవద్దని, మేలు చేసే తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలివాలని కోరారు. కార్యక్రమంలో మండల వైకాపా నేతలు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నజీయర్‌స్వామీ జన్మదిన వేడుక



వినుకొండ, అక్టోబర్27, ప్రభాతవార్త: త్రిదండి శ్రీ మన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి జన్మదిన వేడుకలు స్థానిక ఉప ఏరపాలెం రోడ్డు నందు గల మామిడి తోట నందు చిన్నజీయర్‌స్వామి ఆశ్రమం వారు అత్యంత వైభవంగా గురువారం నిర్వహించారు. స్వామి జన్మదిన వేడుకలుతో కార్తీక మాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. వితంరాజుపల్లి వద్ద గల బదిరుల పాఠశాల విద్యార్థులు ప్రత్యేక అన్నసంతర్పణ, పలు సేవా కార్యక్రమాలు ఘనంగా చేశారు. కార్యక్రమంలో భవనాసి మల్లికాప్రసాదరావు, ఎస్. సీతమ్మ, కె. అరుణ, ఎస్. పద్మ, కె. రాణి, ఏ. లక్ష్మి, వాసవిక్లబ్ పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



వినుకొండ, అక్టోబర్27, ప్రభాతవార్త: కార్తీక మాసం సందర్భంగా స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు గల సాయి ప్రకాష్ గ్రూప్స్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రకాష్ గ్రూప్ స నిర్వాహకులు పెంచల బాబు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా పేదలకు ప్రతి గురువారం అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. గత రెండేళ్ళ నుంచి ప్రతి కార్తీక మాసం ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మద్దుల సత్యం, ఆలా పుల్లారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'రైతుల పురోభివృద్ధికి నాబార్డు కృషి'



నూజెండ్ల, అక్టోబర్27, ప్రభాతవార్త: నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ ఆధ్వర్యంలో నూజెండ్ల పాల ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పివో) సమావేశం మండలకేంద్రమైన నూజెండ్లలోని ఎంపిడివో కారా ్యలయంలో గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా నాబార్డు ఏజీఎం దీక్ష పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ 500 మంది సభ్యులుగా రైతులు ఉత్పత్తిదారుల సంఘంగా ఏర్పడటం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. వీరికి ఎన్జీవోల సహకారంతో సాంకేతిక పరిజా ్ఞనంపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించేందుకు నాబార్డు నిధులు మంజూరు చేస్తుందన్నారు. రైతుల పురోభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. సమావేశంలో ఈవోపిఆర్డి, సొసైటీ సీఈవో భగవాన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి : ఎస్టీయు

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి పోటు శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్‌కు సంబంధించి జెడి సర్వీసెస్ యం రామలింగంతో ఎస్‌టియు రాష్ట్ర నాయకత్వం అన్ని విషయాలు చర్చిందని ఆయన వివరించారు. ఈ విషయాలను గురువారం జరిగిన సమావేశంలో



శ్రీనివాసరావు నాయకులకు తెలియచేశారు. ముఖ్యంగా బదిలీల షెడ్యూలు జిఓలు విడుదలచేయాలని, డియస్‌సి2008 ఉపాధ్యాయులను రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ముఖ ఆధారిత హాజరు విషయంలో పదినిమిషాలు గ్రేస్ పిరియడ్‌ను అమలు చేయాలని వారు డిమాండ్‌చేశారు. యంఒఓ పోస్టులు 690 పదోన్నతులు అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు మేనేజ్‌మెంట్ వారీగా ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న జిపియఫ్, ఎపిజిఎల్ఐ లోన్‌లు, ఫైనల్ చెల్లింపులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో యస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వి అక్కయ్య, ఎస్‌టియు నాయకుటు యం కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు, జమీర్‌భాష, కోటేశ్వరరావు, పఠాన్ అజ్మీర్ ఆలీఖాన్, అంకమ్మరావు, సాగర్‌బాబు, వెంకట స్వామి, ఎడుకొండలు, జయప్రకాష్, ఫరీసా తదితరులు పాల్గొన్నారు.

# బిసీ,ఎస్సీ,ఎస్టీ మైనార్టీల ద్రోహి సిఎం'



మంగళగిరి, అక్టోబర్ 27, ప్రభాతవార్త : మంగళగిరి పట్టణ 21వ వార్డు, రత్నాలచెరువు కట్ట, సూర్య నారాయణ నగర్, మాజీ కౌన్సిలర్ చిలక బసవమ్మ ఇంటి దగ్గర నుండి "బాదుడే బాదుడు" కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు రాష్ట్ర సాధికారిక సమితి కార్యవర్గ సభ్యుడు ఊట్ల శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి ఇంటింటికి తిరుగుతూ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యావసర సరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెదేపా నేతలు మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి ఎసీ ్స, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. జగన్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని జాతీయ ఎస్సీ కమీషన్ కూడా అభిప్రాయపడింది. అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు గద్దెదించే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా మంగళగిరి నియోజకవర్గ వ్యవహారాల సమన్వకర్త నందం అబద్దయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ, పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడు పేరం ఏడుకొండలు, కార్యదర్శి సారమేకల మాధవి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సాతులూరు హైస్కూల్‌లో మండలస్థాయి వాలీబాల్ జట్టు ఎంపిక

**నాదెండ్ల, అక్టోబరు27, ప్రభాతవార్త:**
మండలంలోని సాతులూరు జిల్లాపరిషత్ హైస్కూల్‌లో గురువారం జరిగిన స్కూల్‌గేమ్స్ పోటీలలో మండలస్థాయి వాలీబాల్ జట్టు ఎంపికను నిర్వహించారు. ఈపోటీల సందర్భంగా మండలంలోని అన్ని



సాతులూరు హైస్కూల్‌లో మండలస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికఅయిన విద్యార్థులు

పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్ జట్టుకు ఎంపికఅయిన క్రీడాకారు లను హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు పి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముసుగు శోభారాణి, మాజీ సర్పంచ్ వింధ్యారాణి, ఎంపిటిసి పాటిబండ్ల రాజేశ్వరి, గద్దె కోటయ్య, గద్దె ఆంజనేయులు, బండారుపల్లి సత్యనారాయణ, పిఈటి అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్‌మస్తాన్, కార్యదర్శి సువర్ణరాజులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల పిడి కె అంజమ్మను అసోసియేషన్ నాయకులు సత్కరించారు.

# 'విక్టర్ ప్రసాద్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి'

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:**
జాతిపిత మహాత్మాగాంధీపై అనుచిత వ్యాఖ్యలుచేసిన ఎస్‌సి కమీషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని పట్టణ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు గురువారం డిమండ్‌చేశారు. ఈ విధంగా మాట్లాడటం భారతజాతిని, మహాత్మాగాంధీ అభిమానులను అవమానించినట్లేనని అన్నారు. తక్షణమే ఛైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ లాంటి గొప్పవ్యక్తి కూడా గాంధీ మహత్ముని చాలా గౌరవించేవారని తెలిపారు. ఆనాడు అస్పృశ్యతను నివారించడంలో గాంధీజీ ఎంతో కృషిచేశారని తెలిపారు. అటువంటి మహనీయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసి లబ్దిపొందాలనుకోవటం మంచి పద్దతి కాదన్నారు. తక్షణమే విక్టర్ ప్రసాద్ క్షమాపణ చెప్పకపోతే ఆర్యవైశ్యులంతా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# 29న కౌన్సిల్ సాధారణ సమావేశం

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:**
చిలకలూరిపేట పురపాలక సంఘ శ్రీ మైలవరపు గుండయ్య మున్సిపల్ కౌన్సిల్ హాల్‌నందు శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని గురువారం తెలిపారు. కావున కౌన్సిల్ సభ్యులందరు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావలసినదిగా ఆయన కోరారు.

# విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**పొన్నూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** విద్యార్థులు ఇష్టంతో చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల సూచించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో నూనతంగా నిర్మించనున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి గురువారం ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలలను నాడు-నేడు కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నారన్నారు. పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, జగన్న విద్యాకానుకలను అందిస్తూ పేదల విద్యాభ్యాసానికి కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరూ గమనించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం పద్మలీల, సర్పంచి జాలాది యానాదిరావు, వ్యవసాయ సలహా మండలి మండల ఛైర్మన్ లంకపోతు పిచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పారదర్శకతకు పార్టీలు సహకరించాలి

## - డిప్యూటీ తహశీల్దార్ సివియల్ ఫణికుమార్(ఎన్నికలు)

**పొన్నూరు, అక్టోబరు 27, ప్రభాతవార్త:** జనవరిలో ప్రకటించే ఓటర్ల జాబితా పారదర్శకతకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని డిప్యూటీ తహశీల్దార్ సివియల్ ఫణికుమార్(ఎన్నికలు) కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 64 పోలింగ్ కేంద్రాలలో బియల్వోలు మరణించిన, డబుల్‌గా ఎంటర్ అయినవారి జాబితాను సిద్ధం చేశారన్నారు. ఈ జాబితాను రాజకీయపార్టీల నాయకులు చూసుకొని ఒకసారి నిర్ధారణ చేసుకొని సహకరించాలని కోరారు. అదే విధంగా ప్రతి రాజకీయ పార్టీ బూత్‌లెవల్‌లో ఏజంట్‌ను నియమించుకోవాలన్నారు. ఏజెంట్‌గా ఉండే వ్యక్తి సంబంధిత పోలింగ్ స్టేషన్‌లో ఓటరై ఉండాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని చైతన్య పరచి వారిచేత ఓటు హక్కుకు దరఖాస్తు చేయించాలని కోరారు. ఓటర్ల జాబితాలో మరణించిన వ్యక్తులు ఉన్నట్లు గుర్తిస్తే తెలియజేయాలని ఫణికుమార్ కోరారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, వైకాపా నుంచి బొద్దులూరి రంగారావు, టిడిపి నుంచి మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ నుంచి జక్కా శ్రీనివాసరావు, బిజెపి నుంచి కలపాల శ్రీనివాసరావు, జనసేన నుంచి పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మహిళా కమీషన్ ఛైర్మన్ తన బాధ్యతల పట్ల ఆసక్తి కనపరచటంలేదు

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:** రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మకు తన భాద్యతల పట్ల ఆసక్తి కనపరచటంలేదని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు పార్టీ కార్యాలయంలో గురువారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. ముఖ్యమంత్రి భజన చేయటానికి ఉన్న ఆసక్తి మహిళలకు జరుగుతున్న



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి మహిళా నాయకులు

సమస్యలపట్ల ఆసక్తి చూపించటంలేదని వారు అన్నారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌కు నోటీసులు ఇవ్వాలనే ఆతృత రాష్ట్రంలో స్త్రీలపై ఎన్నో అఘాయిత్యాలు, దాడులు జరుగుచున్నా స్పందించటానికి, చర్యలు తీసుకోవటానికి సమయం దొరకటంలేదా అని వారు ప్రశ్నించారు. గత మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో ఎంతోమంది మహిళలపై, ఆడపిల్లలపై జరిగిన అఘాయిత్యాలపై ఏమి చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, నియోజకవర్గ అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మీ, ఉపాధ్యక్షురాలు చెన్నంశెట్టి పద్మ, టిడిపి మహిళ కౌన్సిలర్లు కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, కంచర్లకరుణ, రాయని హరిత, పాములపాటి శివకుమారి, జంగా సుజాత పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరస్వామి ఆలయ పరిసరాల పరిశీలన

**నాదెండ్ల, అక్టోబరు27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామమందు కొలువైనున్న శ్రీ నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయంను గురువారం ఎండోమెంట్ డిప్యూటి కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఇటీవల ఈ ఆలయం దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిదిలో కలసిన నేపద్యంలో ఆలయం, పరిసర ప్రాంతాల నందు చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను డిసి పరిశీలించారు. డిసితోపాటు మండల జడ్‌పిటిసి సభ్యుడు కాట్రగడ్డ మస్తాన్‌రావు, ఈఒ తులసిదాస్, స్థానిక నాయకులు కాట్రగడ్డ రామకృష్ణ, దేవభక్తుని శివయ్య, శేషయ్య, అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పసుమర్రు హైస్కూల్‌లో మండలస్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:**
పసుమర్రు హైస్కూల్‌లో గురువారం చిలకలూరిపేట మండలస్థాయి స్కూల్ గేమ్స్‌ను నిర్వహించారు. ఈ పోటీలను పల్నాడు జిల్లా ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు పఠాన్



ఖాదర్‌మస్తాన్ ప్రారంబించారు. బాల్ బ్యాడ్మింటన్ పోటీలను పాఠశాల తల్లిదండ్రుల కమిటి ఛైర్మన్ యర్రం వెంకట సుబ్బయ్య, వాలీబాల్ పోటీలను పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు గద్దె హరిబాబు, కబడ్డీపోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ మహ్మద్ యాసిన్, త్రోబాల్ పోటీలను పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు యన్ శంకర్‌రావు, టెన్నికాయిట్ పోటీలను వేలూరు హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు షేక్ ఇస్మాయిల్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు 130మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలను చిలకలూరిపేట మండల విద్యాశాఖాదికారి కె లక్ష్మీ అభినందించారు.

# 'సులభ్ కాంప్లెక్స్‌ల వద్ద రేట్ల పట్టిక బోర్డులు ఎర్పాటు చేయాలి'

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు27, ప్రభాతవార్త:**
పట్టణంలోని మున్సిపాలిటి ఆధ్వర్యంలో నడుస్తున్న సులభా కాంప్లెక్స్‌ల వద్ద ప్రజలకు కనిపించేవిధంగా రేట్ల వివరాలు బోర్డ్‌ను ఎర్పాటుచేయాలని సిపిఐ ఏరియా కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ గురువారం ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్‌చేశారు. కొన్నిచోట్ల పారిశుధ్యం అధ్వాన్నంగా ఉన్నదని, మరుగుదొడ్ల క్లీనింగ్ సరిగాలేదని ఆమె పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ ఏరియాకార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ

అంతేకాక ప్రజల వద్దనుంచి అధికమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్లు పిర్యాదులు రావటం జరిగిందని వివరించారు. వెంటనే అన్ని సులభా కాంప్లెక్స్‌ల వద్ద బోర్డులు ఎర్పాటుచేసి, అధ్వానంగా ఉన్న సులభాకాంప్లెక్స్‌లు నిత్యం క్లీనింగ్‌చేపట్టాలని ఆమె డిమాండ్‌చేశారు. ఎప్పటికప్పుడు అంటువ్యాదులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో పట్టణ సిపిఐ కార్యదర్శి పేలూరి రామారావు, నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టమట్టి శివలింగానికి ప్రత్యేక పూజలు

**నాదెండ్ల, అక్టోబరు27, ప్రభాతవార్త:** గణపవరం గ్రామంలో ఉన్న లక్ష్మీగణపతి దేవాలయంలో పుట్టమట్టితో చేసిన శివలింగానికి గురువారం అత్యంత వైభవంగా రుద్రాభిషేకం చేశారు. కార్తీకమాసం నెలరోజులపాటు జరిగే ఈ విశేష పూజ కార్యక్రమాలలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవలసినదిగా ఆలయ ప్రధాన అర్చకులు హనుమత్‌శాస్త్రి విజ్ఞప్తిచేశారు.



# కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ గుర్తింపు

**చిలకలూరిపేట, అక్టోబరు27, ప్రభాతవార్త:**
పట్టణంలోని ప్రముఖ ఆసుపత్రి కొమ్మినేని సూపర్ స్పెషాలిటి ఆసుపత్రికి నేషనల్ అక్రిడేషన్ గుర్తింపు లభించిందని ఆసుపత్రిఛైర్మన్ డాక్టర్ కొమ్మినేని వీరశంకరరావు గురువారం తెలిపారు. ఆసుపత్రిలో కొన్ని ప్రత్యేక సౌకర్యాలు ఉన్న సందర్భంలో ఈ గుర్తింపు లభిస్తుందని అక్రిడేషన్ బోర్డు ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ అతుల్‌మోహన్ తెలిపారు. ఈమేరకు ఆ గుర్తింపు పత్రాన్ని ఆసుపత్రికి గురువారం పంపారు.

# సోరియాసిస్ పట్ల ప్రజల్లో అవగాహన తప్పనిసరి

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
చర్మానికి సంబంధించిన దీర్ఘకాలిక సోరియాసిస్(పొలుసుల) వ్యాధి పట్ల ప్రజలు ముందస్తూ అవగాహన కలిగి ఉండటం వలన వ్యాధిబారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించవచ్చని ప్రముఖ డెర్మటాలజిస్టు, స్కిన్ పర్‌ఫెక్ట్ క్లినిక్ నిర్వహకురాలు డాక్టర్ మన్నే సింధూర పేర్కొన్నారు. గురువారం స్థానిక ఓల్డ్ క్లబ్ రోడ్డులోని క్లినిక్‌లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ సింధూర మాట్లాడుతూ శరీరతత్వాన్ని బట్టి పలు రకాల సోరియాసిస్‌లు సోకే అవకాశాలున్నాయన్నారు. అధిక ఒత్తిడి, రక్తపోటు, మధుమేహం, ఊబకాయం, వంశ పారంపర్య కారణంగా సోరియాసిస్ వచ్చే అవకాశాలున్నాయన్నారు. ఒకసారి వ్యాధివస్తే ఇక తగ్గదనే అపోహల్లో వాస్తవం లేదన్నారు. అలాగే వ్యాధిగ్రస్తులను స్పృశిస్తే మరొకరికి సోకుతుందనేది అపోహ మాత్రమేనన్నారు. నేడు మారిన జీవనశైలి ప్రమాణాల్లో వయస్సుతో సంబంధం లేకుండా అన్నీ వయస్సుల వారిలో స్త్రీ, పురుషుల్లో 30ఏళ్ళ నుండి 50ఏళ్ళ వయస్కుల్లో ఈ వ్యాధి ఎక్కువగా కనిపిస్తుందన్నారు. సోరియాసిస్ నివారణకు ఒత్తిడిని అధిగమించేలా జీవనశైలిలో మార్పులు చేసుకోవాలన్నారు. ధూమపానం, మద్యపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సోరియాసిస్ లక్షణాలు కనిపిస్తే వెంటనే డెర్మటాలజిస్టు ను సంప్రదించాలని సూచించారు. వరల్డ్ సోరియాసిస్ డే ని పురస్కరించుకొని ఈనెల 29నుండి నవంబర్ 4వ తేది వరకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. వైద్యశిబిరానికి హాజరయ్యేవారికి ఉచితంగా మందులు లేజర్ చికిత్స అందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.



వివరాలు వెల్లడిస్తున్న డెర్మటాలజిస్ట్ డాక్టర్ మన్నే సింధూర

# రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్న కేరళ గవర్నర్'

## : 'అవగాహన' విమర్శ

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 27, ప్రభాతవార్త :**
మంత్రివర్గ సలహాలు, సూచనల మేరకు విధులు నిర్వహించాల్సిన కేరళ గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ తనకుతానే సర్వాధికారిగా భావించుకుంటూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్నారని అవగాహన సంస్థ సభ్యులు విమర్శించారు. . కేరళలోని 9వర్సిటీల వైస్ చాన్సలర్లు తక్షణమే రాజీనామా చేయాలంటూ ఆయన ట్విట్టర్లో జారీచేసిన హుకుం వివాదా స్పదంగా ఉందని ఖండించారు. ఆ ఆదేశాలను నిలిపివేసిన హైకోర్టు ఆనిర్ణయాన్ని పున:సమీక్ష చేసుకోవాలంటూ సూచన చేసిన గవర్నర్ పట్టించుకోకపోవటం ఆయన నియంతలా వ్యవహరిస్తున్నారనటానికి నిదర్శనమని పేర్కొన్నారు.

# క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చు

## ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్

**కొల్లిపర, అక్టోబరు 27 ప్రభాతవార్త:**
విద్యార్థులు క్రీడల్లో పాల్గొనటం వలన శారీరకంగా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పొందవచ్చని ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ అన్నవరపు రమేష్



పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధానోపాధ్యాయుడు గణేష్ అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని క్రీడలకు, విద్యకు మరింత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. విద్యార్థులు కూడా విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. అనంతరం మండల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు భారతి, రమేష్, సూర్యప్రకాశరావు, నాగమోహన్. వెంకటేష్ నాయక్ విద్యార్థుల చేత కబాడీ, కోకో, వాలీబాల్, త్రోబాల్ తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్పీ పిడపర్తి రమేష్‌బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎటువంటి ఉద్యోగ నియామకాలు చేపట్టడంలేదు

**బాపట్ల, అక్టోబర్27, ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎటువంటి ఉద్యోగ నియామకాలు చేపట్టడంలేదని, ఎటువంటి అపోహాలను ప్రజలు నమ్మవద్దని జిల్లా రెవిన్యూ అధికారి కె. లక్ష్మిశివజ్యోతి తెలిపారు. స్థానికా జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన కార్యాలయంలో గురువారం విడుదల చేసిన ప్రకటనలో అమె మాట్లాడారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగాలు ఇప్పిస్తామనే దళారుల మాయ మాటలు నిరుద్యోగులు నమ్మవద్దన్నారు. కలెక్టర్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని చేప్పే దళారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని అమె హెచ్చరించారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇటువంటి మోసపూరిత వ్యక్తుల గురించి సమాచారం తెలిసినా వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలియజేయాలని అమె తెలిపారు.



# సర్వశిక్షా అభియాన్‌లో పోస్టుల కేటాయింపు

**బాపట్ల, అక్టోబర్27, ప్రభాతవార్త:**
బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పివిజే రామారావును సర్వశిక్షా అభియాన్ సిఎంఒ బసవరాజు తమ సిబ్బంది గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో విభజనలో బాగంగా గుంటూరు సమగ్రశిక్షా కార్యాలయం నుంచి బాపట్ల సమగ్రశిక్ష కార్యాలయానికి కొంతమంది అధికారులను కేటాయించటం జరిగింది. ఇందులో బాగంగా కొన్ని పోస్టులులను బాపట్లకు కేటాయించారు.
బాపట్లకు కేటాయించిన పోస్టుల్లో సిఎంఒ బసవరావు. ఎఎంఒ బిళ్ళా మోసెజ్, ఐఈడి నాగేంద్రమ్మ, సీనియర్ అసిస్టెంట్‌గా అమర్ రషీద్‌లను కేటాయించారు. కేటాయించిన పోస్టులలోని సిబ్బంది బాపట్ల జిల్లా డిఈవో రామారావుకు రిపోర్టు చేసి జాయిన్ అయ్యారు.



# 'వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం'

పెదకాకాని, అక్టోబర్27, ప్రభాతవార్త: మండల పరిధిలోని తంగెళ్ళమూడి, అనుమర్లపూడి గ్రమాలలో ప్రభుత్వ వైఫ్యాలలను ఎండగడుతూ బాదుడే, బాదుడు కార్యక్రమాంలో మాజీ శాసన సభ్యులుధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గురువారం పాల్గోన్నారు. ఈ సందర్భంగా నరేంద్రకుమార్ మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, అధికపన్నుల భారం, ఎరువులు పురుగు మందులు బ్లాక్ మార్కెట్ చేస్తూ రైతులను దోపిడీ చేస్తూ వ్యవసాయాన్ని నిర్వీర్యం చేస్తున్న వై.సి.పిప్రభుత్వ విధానాల మీద నిరసనగా ఇంటీంటికి కరపత్రాలు పంచుతూ బాదుడే బాదుడు కార్యక్రమా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని పేదల కోసం అహర్నిశలు కృషి చేసింది. చంద్రబాబు మాత్రమేనని. మూడేళ్లలో జగన్ నిజస్వరూపాన్ని చూసినప్రజలు ఇంకా మాయమాటలు నమ్మకుండా చైత్యన్యవంతులు కావాలని. బిడ్డల భవిష్యత్ మహిళ ఆత్మగౌరవం రాష్ట్ర భవిష్యత్ కోసం తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమాంలో రాష్ట్ర, పార్లమెంట్, నియోజకవర్గం, మండలనాయకులు, అనుబంధ కమీటీ నాయకులు గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.



